బిల్లు చెల్లించండిలా..

- విద్యుత్ బిల్లుల చెల్లింపుల్లో కొత్త నిబంధన
- ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎంలలో బిల్లులకు స్వస్తి
- ఈస్ట్రన్ పవర్ మొబైల్ యాప్, వెబ్‌సైట్‌లలోనే కట్టాలి

కొత్తపేట: కొన్నేళ్ల కిందట విద్యుత్ బిల్లులు చెల్లించాలంటే దగ్గరలోని ఆ శాఖ కార్యాలయం వద్ద బారులు తీరాల్సి వచ్చేది. లైన్‌లో గంటల తరబడి నిలబడిన పరిస్థితి ఉండేది. తర్వాత కాలంలో మీ–సేవాల్లో చెల్లింపులు జరిగేవి. అనంతరం ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, మొబైల్ యాప్‌ల ద్వారా నేరుగా చెల్లించేవాళ్లం. ఇకపై యూపీఐ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులకు ఏపీ ఈపీడీసీఎల్ స్వస్తి పలికింది. కేవలం ఏపీఈపీడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) వెబ్‌సైట్, ఈస్ట్రన్ పవర్ మొబైల్ యాప్‌ల ద్వారా మాత్రమే చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. థర్డ్ పార్టీ యాప్‌లు అయిన ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే ఇతర యూపీఐల ద్వారా చెల్లింపులకు నో చెప్పింది. ఇందుకోసం ఈస్ట్రన్ పవర్ మొబైల్ యాప్‌ని సిద్ధం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కొత్త నిబంధనల నేపథ్యంలో ఇకపై ఏపీఈపీడీసీఎల్ వెబ్‌సైట్, యాప్ ద్వారా మాత్రమే విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులు చెబుతున్నారు.

నూతన ఒరవడులు..

విద్యుత్ బిల్లులను కొంతమంది వినియోగదారులు మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్ కౌంటర్లలో చెల్లిస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి గ్రామాలలో నెలకు ఒకసారి విద్యుత్ సంస్థకు సంబంధించిన సిబ్బంది వచ్చి ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాల దగ్గర కట్టించుకుంటున్నారు. మరి కొందరు మండలంలో అందుబాటులో ఉన్న విద్యుత్ కార్యాలయాల వద్ద చెల్లిస్తున్నారు. మరి కొందరు ఫోన్ యాప్‌ల ద్వారా కడుతున్నారు. విద్యుత్ సంపిణీ సంస్థలకు చెందిన వెబ్సైట్, మొబైల్ యాప్ ఈస్ట్రన్ పవర్ యాప్‌లలో చెల్లిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సమాజంలో ప్రతి ఇంటిలోనూ స్మార్ట్‌ఫోన్ వినియోగం ఎక్కువగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో నిత్యావసరాల కనుగోలు నుంచి దాన ధర్మాల వరకూ ఆర్థిక లావాదేవీలన్నీ ముఖ్యంగా గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం, ఇతర యూపీఐ యాప్ ద్వారా సులభంగా చెల్లిస్తున్నారు. ఆర్బీఐ భారత్ బిల్ పేమెంట్స్ మార్గదర్శకాల ప్రకారం నేరుగా యాప్ల నుంచి చెల్లింపులను నిలిపివేసింది..

ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా....

సాధారణంగా యాప్‌ల ద్వారా బిల్లు చెల్లించడం చాలా సులువుగా ఉండడంతో చాలా మంది వినియోగదారులకు ఆ విధానంలో బిల్లులను చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపీఈపీడీసీఎల్ బిల్లుల చెల్లింపు విషయంలో కూడా సులభ మైన పేమెంట్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. వినియోగదారులంతా ఎటువంటి ఇబ్బంది లేకుంగా బిల్లు చెల్లించుకునేలా ఏపీఈపీడీసీఎల్ వెబ్సైట్, మొబైల్‌యాప్‌ను సిద్ధం చేసి ఇప్పటికే వీటిని ప్రజలకు చేరువ చేశారు.

నియోజకవర్గంలోని కొత్తపేట, ఈతకోట, రావులపాలెం, పేరవరం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని వివిధ కేటగిరీల విద్యుత్ సర్వీసులు

కేటగిరీ	సర్వీసులు
గృహావసర సర్వీసులు	1,01,272
వ్యాపార సర్వీసులు	7,127
కేటగిరీ 3 పరిశ్రమల సర్వీసులు	256
కేటగిరీ 4 పరిశ్రమల సర్వీసులు	1,354
వ్యవసాయ సర్వీసులు	228
మొత్తం	1,10,237



ఈస్ట్రన్ పవర్ మొబైల్ యాప్

ఫోన్‌లో అనుసంధానం చేయాలంటే ఇలా...

ఆన్‌లైన్‌లో విద్యుత్ బిల్లులు చెల్లించాలనుకునే వినియోగదారులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్‌లో ఈస్ట్రన్ పవర్ యాప్ అని ఎంటర్ చేస్తే సంబంధిత యాప్ కనిపిస్తుంది. దానిని మొబైల్లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దానికి అవసరమైన అనుమతులు ఇవ్వాలి. దీని ద్వారా చాలా సులభంగా బిల్లులు కట్టవచ్చు. వెబ్సైట్ ద్వారా బిల్లులు చెల్లించాలనుకునే వినియోగదారులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఏపీఈస్ట్రన్‌పవర్. కమ్ ద్వారా పేమెంట్ చేయవచ్చు. యాప్, వెబ్సైట్లలో బిల్లులు చెల్లించేటప్పుడు వినియోగదారులు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, ఇతర యూపీఐ యాప్లతో పాటు డెబిట్, క్రెడిట్, నెట్ బ్యాంకింగ్, వాలెట్లను కూడా ఉపయోగించుకోవచ్చు. దీనితో గంటల తరబడి వేచి ఉండే సమయం ఆదా అవ్వడంతోపాటు మనం చెల్లించిన రుసుం నేరుగా కంపెనీకు చేరిందో లేదో తెలుసుకోవచ్చు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చు ఈస్ట్రన్ పవర్ యాప్‌ను స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చు. ఇది చాలా సులభమైన ప్రక్రియ. ప్రతి వినియోగదారునికి ప్రతీ నెల బిల్లును అందిస్తాం. అది వారికి వినియోగించుకున్న విద్యుత్‌కు మీకు ఎంత మొత్తంలో బిల్లు వచ్చిందని తెలపడం. అది వారు ఏ సమయంలోనైనా మర్చిపోయినా, మా సిబ్బంది వెళ్లినప్పటికి వారు బిల్లు కట్టడానికి అందుబాటులో లేక పోయినా ఈ వెబ్సైట్ల ద్వారా ఆ నెలలో వారికి అవకాశం కుదిరినప్పుడు వినియోగదారులు చాలా సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు. ఈ మేరకు మా సిబ్బందికి ప్రతి ఒక్కరికి అవగాహన పరచి, వినియోగదారులకు అవగాహన కల్పించేలా చూస్తున్నాం.



– పంతాల నరేష్, ఏఈ, ఏపీఈపీడీసీఎల్, కొత్తపేట

క్లుప్తంగా

పార్టీ పరువు తీయకండి

- ఎమ్మెల్యే దేవ వరప్రసాద్
- ఇరు పక్షాలతో సమావేశం

మలికిపురం: గొడవలతో పార్టీ పరువు తీయొద్దని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నియోజకవర్గ జనసేన కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం రాజోలులో జరిగిన కార్యక్రమంలో ఘర్షణ పడిన పార్టీ ఇరువర్గాలతో మలికిపురంలో ఎమ్మెల్యే దేవ సమావేశమయ్యారు. వారి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇకపై గొడవలు లేకుండా అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని ఇరు పక్షాల నాయకులు యెనుముల వెంకట పతిరాజు, పినిశెట్టి బుజ్జి, దిరిశాల బాలాజీ చెప్పారు. సమావేశంలో లింగోలు పెద్దబ్బులు, సమన్వకర్త పెదకాపు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు

రాజోలు: ఇంటర్మీడియెట్ చదువుతున్న రాజోలుకు చెందిన జె.రోహిణికి ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు శనివారం రూ.8 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే ఉద్దేశంతో నిరుపేద విద్యార్థులను గుర్తించి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నామని సంఘ నాయకుడు పోలిశెట్టి గణేష్ తెలిపారు. ఆర్థికసాయం అందించిన విద్యార్థి సంఘ నాయకులను పలువురు అభినందించారు. జిల్లెళ్ల ఉదయ్, తాడి శ్రీకాంత్, మేడిచర్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

అంబాజీపేట: ప్రస్తుత వాతావరణంలో విద్యార్థులంతా పరిశుభ్రత పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కె.ఎస్.శ్రీనివాస్ అన్నారు. గంగలకుర్రులో ఉన్న ఇంటిగ్రేటెడ్ వసతి గృహంలోని విద్యార్థులకు సీహెచ్‌ఓ బి.అప్పారావు అధ్యక్షతన శనివారం వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ అంటు వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ నెల 18 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు లెప్రసీపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. వంటచేసే ప్రాంతాన్ని, వంట గిన్నెలు పరిశుభ్రంగా ఉంచాలని వార్డెన్‌కు సూచించారు. అనంతరం విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. గజ్జి, తామర తదితర వాటికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జీవీవీకే ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ నిషి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పథకాల అమలులో కూటమి దగా ప్రారంభం

మాజీ మంత్రి గొల్లపల్లి



తాటిపాకలో మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు

రాజోలు: నీకు పదిహేను..నీకు పదిహేను.. నీకు పదిహేను అంటూ ఇంట్లో ఉన్న పిల్లల్ని చూపిస్తూ అధికారంలోకి రాగానే కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ.15 వేలు ఇస్తామని నమ్మించి తల్లికి వందనం పథకంతో టీడీపీ కూటమి ప్రభుత్వం దగా ప్రారంభించిందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శనివారం ఆయన తాటిపాకలోని నివాసగృహంలో పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ టీడీపీ ఎంతో ఆర్భాటంగా చెప్పుకున్న సూపర్ సిక్స్‌లో తల్లికి వందనం పథకాన్ని చేర్చి ప్రస్తుతం సూపర్ సిక్స్ గురించి మాట్లాడడం లేదన్నారు. తల్లికి వందనం జీఓ నెం.29లో ప్రతి విద్యార్థికి అని కాకుండా ప్రతి తల్లికి రూ.15 వేలు అన్ని ప్రస్తావించారన్నారు. ఎన్నికలకు ముందు నారా లోకేష్, పవన్ కల్యాణ్ ఈ పథకంపై ఊకదంపుడుగా ప్రచారం చేసి పథకం అమలు చేసే సమయంలో ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. అలాగే కేవలం ఎమ్మెల్యే రఘురామ రాజు ఫిర్యాదులో వాస్తవం లేదని సుప్రీం కోర్టు, హైకోర్టు తేల్చిచెప్పినా మూడేళ్ల తర్వాత ఐపీఎస్ అధికారులు, మాజీ సీఎం జగన్, డాక్టర్‌పైనా కేసు నమోదు చేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో పోలీసులు కూటమి ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలుగా మారిపోయారని, కొత్త సంప్రదాయాలకు తెరతీస్తున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, సోంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు కొంబత్తుల బాలయోగి, సూర్యబలిజ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కోటిపల్లి ఏస్తేరు రాణి తదితరులు పాల్గొన్నారు.

దాతల భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలు

కొత్తపేట: గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు, దాతల భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం స్థానిక కృష్ణమూర్తి వీధిలో దివంగత రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు, మాజీ ఎంపీపీ సలాది స్వామినాయుడు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సలాది రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఆక్యుప్రెజర్ హెల్త్‌కేర్ సెంటర్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. ఆక్యుప్రెజర్ వైద్యం, దీర్ఘకాలిక వ్యాధులు, అనేక అనారోగ్య సమస్యలు పరిస్కారం గురించి ఆక్యుప్రెజర్ థెరపిస్టు టి.బాలాజీ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ నాయకుడు ఆకుల రామకృష్ణ, సర్పంచ్ బూసి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. రోడ్లు జలమయం



కేశనపల్లిలో జలమయమైన ఆర్అండ్‌బీ రోడ్డు



పెదపట్నంలో పడిపోయిన విద్యుత్ స్తంభం

మలికిపురం: రాజోలు దీవిలో శుక్రవారం రాత్రి నుంచి భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. పిడుగుబాటుకు పలు గ్రామాల్లో కొబ్బరి చెట్లకు నష్టం జరిగింది. విద్యుత్ స్తంభాలు విరిగిపడి కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. డ్రైన్లు స్తంభించడంతో పంట పొలాలు నీట మునిగాయి.

ఈదురు గాలులకు కూలిన చెట్లు

మామిడికుదురు: ఈదురు గాలులు, భారీ వర్షం దాటికి మామిడికుదురు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం చెట్లు కూలిపోయి, విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పాశర్లపూడిబాడవలో 216వ నంబర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న తాటిచెట్టు విద్యుత్ తీగలపై పడింది. దీంతో పాశర్లపూడిబాడవ, బి.దొడ్డవరం, పెదపట్నంలంక గ్రామాలకు ఉదయం రెండు గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అప్పనపల్లిలో రెండు కొబ్బరి చెట్లు విద్యుత్ తీగలపై వాలిపోయాయి. విద్యుత్ తీగలపై పడిపోయిన తాటి చెట్టుతో పాటు కొబ్బరి చెట్లను విద్యుత్ తీగలపై నుంచి తొలగించి, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం

అంబాజీపేట: మండలంలో శనివారం అర్ధరాత్రి నుంచి ఉదయం 10.30 గంటల వరకు ఎడతెరిపిలేని వర్షం కురిసింది. ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. వర్షాలకు కొబ్బరి తోటలకు, కూరపాదులకు మేలు చేకూరుతుందని రైతులు చెబుతున్నారు. అంబాజీపేట హైస్కూల్‌లో వర్షపు నీటితో నిండింది. గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక నిలిచిపోయింది.

మలికిపురం రోటరీ క్లబ్‌కు ఎనిమిది అవార్డులు



రోటరీ క్లబ్ పూర్వ కార్యవర్గాన్ని అభినందిస్తున్న రొటేరియన్లు

మలికిపురం: స్థానిక రోటరీ క్లబ్ సమావేశం పూలే అంబేడ్కర్ భవనంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో నూతన అధ్యక్షుడిగా రిటైర్డ్ ఎంఆర్‌ఓ బత్తుల ఝాన్సీ భాయ్, కార్యదర్శిగా మట్టా రవికుమార్ కోశాధికారిగా తోలేటి సతీష్ ఎన్నికై నట్టు ప్రకటించారు. గత సంవత్సరం అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు మలికిపురం రోటరీ క్లబ్‌న 8 అవార్డులు సొంతం చేసుకుందని అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివ కుమార్ తెలిపారు. ఈనెల 24వ తేదీన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరగనుందని ఆయన తెలిపారు.అనంతరం పూర్వ కార్యవర్గాన్ని సన్మానించారు. పాస్ట్ ప్రెసిడెంట్ సెక్రటరీ సోమిశెట్టి మురళీకృష్ణ, బందెల సంపత్‌కుమార్, గుబ్బల బాబ్జి, గెడ్డం ఫిలిప్ రాజు, విజయరావు, మధురామరాజు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సభ్యులు

కొత్తపేట: స్థానిక బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం స్థానిక బ్రాహ్మణ సంఘ కబ్యాణమండపంలో బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం మాజీ అధ్యక్షుడు కీర్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ అంశాలు చర్చించారు. పలు తీర్మానాలు చేశారు. అనంతరం సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షుడిగా దెందులూరి జగదీశ్వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అజ్జరపు వెంకటసుబ్బారావు, కోశాధికారిగా కీర్తి వీరవెంకటసత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడిగా వేమవరపు రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా చావలి సుబ్బరాయశాస్త్రి, కార్యవర్గ సభ్యులుగా కందుకూరి మురళీధర్, సత్యవాడ సందీప్, ఆచంట విద్యాసాగర్, తణికెళ్ల శాస్త్రి, పట్టమట్ట రవి, కడియాల వీరవెంకటసత్యనారాయణరావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు పూలమాలలతో అభినందించారు. పూర్వ కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, బంగారు బాబు, మురళి, కొపెల్ల శర్మ, అయ్యగారి కృష్ణ, నడి కృష్ణారావు తదతరులు పాల్గొన్నారు.

ప్రపంచ పేపర్ దినోత్సవం



పేపర్ బ్యాగులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మలికిపురం: ప్రపంచ పేపర్ బ్యాగ్ డే సందర్భంగా విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పేపర్ బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు స్వయంగా తయారు చేసిన పేపర్ బ్యాగ్‌లను ప్రదర్శించి, ప్లాస్టిక్ బ్యాగులను మానేద్దాం, పేపర్ బ్యాగ్‌లను వాడుదాం అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.కరెస్పాండెంట్ పీవీవీ వరప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణకు హాని కలిగించే ప్లాస్టిక్ బ్యాగ్‌ల తయారీ పరిశ్రమలను మూసి వేయాలని, పర్యావరణహిత పేపర్ బ్యాగ్‌ల వాడకాన్ని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

దోమల మందు పిచికారీ

మామిడికుదురు: దోమల నిర్మూలన చర్యల్లో భాగంగా లూటుకుర్రు గ్రామంలో శనివారం ఎబేట్ స్ప్రేయింగ్ చేయించారు. ముంపు నీరు నిల్వ ఉన్న పాంత్రాలు, నివాస ప్రాంతాల్లో ఎబేట్ స్ప్రేయింగ్ చేయించారు. సీజనల్ జ్వరాలు, డయేరియా తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా సర్పంచ్ అడబాల తాతకాపు, పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో దోమల లార్వాలను నిర్మూలించేందుకు ఎబేట్ స్ప్రేయింగ్ చేయించారు.

వంట గ్యాస్ లీకై అగ్నిప్రమాదం

మహిళకు, బాలుడికి గాయాలు



గాయాలపైన విజయలక్ష్మి, హేమంత్

అంబాజీపేట: ప్రమాదవశాత్తు వంట గ్యాస్ లీక్ అవడంతో అగ్ని ప్రమాదం జరిగి మహిళకు, బాలుడికి గాయాలు కాగా గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. దీనికి సంబంధించి అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుల్లేటికుర్రు పంచాయతీ పరిధి పల్లపువీధిలో అందే వీరభద్రుడుకు చెందిన డాబా ఇంటిలో శనివారం సాయంత్రం గ్యాస్ స్టౌవ్‌ను వెలిగించిన వెంటనే మంటలు వ్యాపించాయన్నారు. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించిన వీరభద్రుడు భార్య విజయలక్ష్మి రెండు చేతులకు, వారి ఇంటి సమీపంలో యువకుడు అందే హేమంత్‌కు రెండు కాళ్లు కాలిన గాయాలయ్యాయని తెలిపారు. వీరిని అమలాపురం ఆస్పత్రికి తరలించారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న అమలాపురం అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో గృహోపకరణ వస్తువులతోపాటు, బీరువా, టేబుల్ బట్టలు, చేనేత మగ్గం సామాన్లు దగ్ధమయ్యాయని లీడింగ్ ఫైర్ మాన్ ఆర్.క్రాంతికుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై కె.చిరంజీవి, గ్రామ సర్పంచి జిల్లి బాలరాజు, ఉపసర్పంచి వీరా రవి, మాజీ సర్పంచ్‌లు అందే మూర్తి, నూక పెయ్యి చిన్న తదితరులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు.

అపూర్వ కలయిక



లక్కవరంలో కలిసిన 1999 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు



సఖినేటిపల్లిలో గురువులతో పూర్వ విద్యార్థులు


మలికిపురం: ఒకే దగ్గర చుదువున్న వారంతా శనివారం కలుసుకున్నారు. గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా సందడి చేశారు. లక్కవరంలోని సెవెంథ్ డే అడ్వెంటిస్ట్ స్కూల్ టెన్త్ 1999 బ్యాచ్ విద్యార్థులు అదే స్కూల్ క్యాంపస్‌లో పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. 25ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా తమ కుటుంబాలతో కలిసి సంతోషంగా సందడి చేశారు. చదివిని రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రధాన అతిథి ప్రసాద్‌బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాల రోజులలో నాడు నేర్పిన విలువలను గుర్తు చేస్తూ, తమ సమాజాలలో సానుకూల ప్రభావాలను కొనసాగించాలని సూచించారు.

సఖినేటిపల్లి: స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాలలో 1987–1988 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు శనివారం సదరు పాఠశాలలో ఒక వేదికపై చేరారు. ఎక్కడెక్కడో స్థిరబడిని వారంతా సుమారు 36ఏళ్ల అనంతరం కలుసుకుని గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. తమకు తరగతి గదులలో పాఠాలు నేర్పిన టీచర్లు నల్లి ప్రేమాదనందం, డి.విజయరత్నం, డి.సువర్ణరత్నం, కె.జాన్ మోజెస్‌లను సత్కరించారు. పాస్టర్ పీటర్సన్, పూర్వ విద్యార్థులు నల్లి జయకుమారి, ఎం.అనోకిన్, గొల్ల జ్యోతి, బి.మెరీనా, సిలివియా, ప్రేమలత, కె.చిట్టిబాబు, జి.సత్యనారాయణ పాల్గొన్నారు.

లభ్యంకాని మురళీకృష్ణ ఆచూకీ

ఆలమూరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మోతుగూడెంలో నున్న ఫోర్‌బై కెనాల్‌లో గల్లంతైన వీరి మురళీకృష్ణ(24) ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. దీంతో మురళీకృష్ణ స్వగ్రామమైన ఆలమూరు మండలంలోని చింతలూరులో తీవ్ర ఆందోళన నెలకొంది. స్నేహితులతో విహార యాత్రకు వెళ్లిన మురళీకృష్ణ ఈనెల 12 పుష్ప ఫూట్ బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడిపోయాడు. అప్పటి నుంచి పోలీసులు స్థానిక జాలర్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టినా ఇంతవరకూ ఆచూకీ లభించలేదని మురళీకృష్ణ బంధువులు ఆవేదన చెందుతున్నారు. మోతుగూడెం పరిసరాల్లో భారీ వర్షాలు కురవడం వల్ల గాలింపు చర్యలకు అంతరాయం ఏర్పడినట్టు తెలుస్తోంది.

‘శ్రేష్ట’లో సుజాతకు ఆలిండియా ర్యాంకు



ఆలమూరు: జాతీయ స్థాయి శ్రేష్ట స్కీమ్–2024 పోటీ పరీక్షల్లో సంధిపూడికి చెందిన నేల సుజాత జాస్మిన్ 310 ర్యాంక్ సాధించింది. నిరుపేదలైన చిట్టిబాబు, సునీత దంపతుల కుమార్తె సుజాత జాస్మిన్ స్థానిక ప్రైవేట్ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి పూర్తి చేసింది. అనంతరం వేసవి సెలవుల్లో సహచర విద్యార్థుల సహకారంతో శ్రేష్ఠ పథకానికి సంబంధించి పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకుంది. జాతీయస్థాయిలో ర్యాంకు సాధించింది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఉన్న మోసెస్ జోసెఫ్ సికిలి స్కూల్‌లో సీటు లభించింది. ఈ శ్రేష్ట పథకం వల్ల తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సీబీఎస్‌ఈ సిలబస్ విధానంలో ఆగ్ల మాధ్యమంలో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు వీలు కలిగింది. సుజాత జాస్మిన్‌ను ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

PUBLIC NOTICE

Sri Yaramolu Sai Venu Gopal, S/o Narayana, Narsayya Agraharam H/o Gunupudi, Bhimavaram Municipal Area West Godavari District, for loan from my client M/s.Shriram Finance Ltd., Chennai having Branch at Razole on the security of the property of 1. Mutyala Ramesh Kumar, S/o Satyanarayanamurthy, Bhimavaram Town, (2) Smt.Yaramolu Nagamani, W/o Sai Venu Gopal, Narsayya Agraharam H/o Gunupudi, Bhimavaram Municipal Area West Godavari District below. If anybody having objections or attachments over the property should inform to the undersigned within three days from this day.

SCHEDULE

Dr. BR Ambedkar Konaseema Dist.Mamidikuduru Mandal, Mamidikuduru Sub Registrar, Pasarlapudi Pasarlapudi village: An extent of 242 sq.yards in Plot No.13 under layout plan in issued by Director, Country Planning A.P. Hyderabad in R.S.No.155/3(ac.0.49 cts), and in R.S.No.155/5 (Ac.1.15 cents two numbers total ac.1.64 cents bounded on the East:- Site of Juthiga Satyanarayana 60ft; West:- 40ft width road as per lay out plan 60ft; North:- 40ft width road as per lay out plan 60ft; South: Site of Pampana Venkateswarlu plot No.14-36ft, together with all fruit bearing trees thereon.

M.RAVI RAM, B.Sc., B.L.
Advocate & Legal Adviser Shriram Group of Companies
D. No. 4-156, K.V. Peta, RAZOLE-533242

PUBLIC NOTICE

Sri Rekapalli Veera Venkata Naga Swami Prasad, S/o Nageswararao, D.No.7-63, Sankaraguptam (v), Malikipuram Mandal, Dr.BR Ambedkar Konaseema Dist. Erstwhile East Godavari Dist. for loan from my client M/s.Shriram Finance Ltd., Chennai having Branch at RAZOLE on the security of the property of Sri Rekapalli Veera Venkata Naga Swami Prasad, S/o Nageswararao, D.No.7-63, Sankaraguptam (v), Malikipuram Mandal, Dr.BR Ambedkar Konaseema Dist. Erstwhile East Godavari Dist below. If anybody having objections or attachments over the property should inform to the undersigned within three days from this day.

SCHEDULE

Dr.BR Ambedkar Konaseema Dist.Erstwhile East Godavari Dist Malikipuram Mandal, Malikipuram Sub Registrar, Malikipuram Gram Panchayat area, Malikipuram (v), An extent of ac.0.02¾ cents (133.1 sq.yards out of full ac.0.59 cents in R.S.No.5-5/19 bounded on the East:- 4ft width joint way; South:- Land of Rekapalli Srinivasu; West:- Land of Rekapalli Narasimharao; North:- Land of Yalla Siva; together with all fruit bearing trees thereon;

M.RAVI RAM, B.Sc., B.L.
Advocate & Legal Adviser Shriram Group of Companies
D. No. 4-156, K.V. Peta, RAZOLE-533242

PUBLIC NOTICE

Sri Kotipalli Sai Prasad, S/o Satyanarayana, D.No.6-69, Sivalayam Street, P.Gannavaram (v) P.Gannavaram Mandal, Dr.BR Ambedkar Konaseema Dist. Erstwhile East Godavari Dist. for loan from my client M/s Shriram Finance Ltd., Chennai having Branch at RAZOLE on the security of the property of Sri Kotipalli Sai Prasad, S/o Satyanarayana, D.No.6-69, Sivalayam Street, P.Gannavaram (v) P.Gannavaram Mandal, Dr.BR Ambedkar Konaseema Dist. Erstwhile East Godavari Dist below. If anybody having objections or attachments over the property should inform to the undersigned within three days from this day.

SCHEDULE

Dr. BR Ambedkar Konaseema Dist.Erstwhile East Godavari Dist P.Gannavaram Mandal, Ambajipeta Sub Registrar, P.Gannavaram Gram Panchayat area, P.Gannavaram (v). An extent of ac.0.08 cents (387.2 sq.yards) along with 625 sq.ft tiled house bearing D.No.6-69, and 336 sq.ft tiled kitchen shed, 48 sq.ft RCC latrine and bath room and water well in R.S.No.124/1 bounded on the East:- House of Surkara Venkata Krishna 72 links; South:- 4ft width joint way 100 links; West:-Zilla Parishad Road 72 links; North:- Sri Panchayat CC road 124 links; together with 625 sq.ft tiled house bearing D.No.6-69, and 336 sq.ft tiled kitchen shed, 48 sq.ft RCC latrine and bath room and water well and with all fruit bearing trees thereon;

M.RAVI RAM, B.Sc., B.L.
Advocate & Legal Adviser Shriram Group of Companies
D. No. 4-156, K.V. Peta, RAZOLE-533242

PUBLIC NOTICE

Sri Gandham Gopal, S/o Visweswararao, D.No.8-17, Pasarlapudi (V), Mamidikuduru Mandal, DR BR Ambekdar Konaseema Dist. Erstwhile East Godavari District, for loan from my client M/s.Shriram Finance Ltd., Chennai having Branch at Razole on the security of the property of Sri Gandham Gopal, S/o Visweswararao, D.No.8-17, Pasarlapudi (V), Mamidikuduru Mandal, DR BR Ambekdar Konaseema Dist. Erstwhile East Godavari District below. If anybody having objections or attachments over the property should inform to the undersigned within three days from this day.

SCHEDULE

DR BR Ambedkar Konaseema Dist. Erstwhile East Godavari Dist. Mamidikuduru Mandal, Mamidikuduru Sub Registrar, Pasarlapudi Pasarlapudi village.

1.An extent of ac.0.11 cents (533 sq.yards) in an extent of ac.0.21 1/2 cents out of full ac.2.21 cents in R.S.No.344/1 bounded on the East:- Land of Nidadavolu Brahmarao; West:-2nd item below; North:- NH Road; South: Land of Gandham Visweswararao; together with all fruit bearing trees thereon.

2.An extent of ac.0.10 cents (508 sq.yards) in an extent of ac.0.21 1/2 cents out of full ac.2.21 cents in R.S.No.344/1 bounded on the East:- Above 1st item; West:-Joint sandhu; North:- NH Road; South: Land of Gandham Visweswararao; together with all fruit bearing trees thereon. Two items total ac.0.21½ cents.

M.RAVI RAM, B.Sc., B.L.
Advocate & Legal Adviser Shriram Group of Companies
D. No. 4-156, K.V. Peta, RAZOLE-533242

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ముక్కామల బ్రాంచ్, ముక్కామల, తూర్పుగోదావరి జిల్లా

సంక్షిప్త డిమాండ్ నోటీసు (సంక్షిప్త)
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: M/s. శ్రీ లక్ష్మి గణేష్ కోకోనట్ కంపెనీ ప్రొప్రయిటర్ : గుత్తుల నరసింహస్వామి S/o నాగభూషణం, ప్లాట్‌నెం. 8-31, పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం తూర్పుగోదావరి జిల్లా.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: Cc, GECL Account No. 31992156628, 39444322720
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.01-07-2024 నాటికి రూ. 20,87,065/- (అక్షరాల ఇరవై లక్షల ఎనభైయేడు వేల, అరవై ఐయిదు రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, ఖర్చు ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 02-07-2024. ఎన్.పి.ఏ తేది: 29-06-2024
V) ఆస్తి వివరములు : గుత్తుల నరసింహస్వామి S/o నాగభూషణంగారి ఆస్తి వివరములు :
ఐటమ్1 : తూర్పుగోదావరి జిల్లా, అంబాజీపేట, అంబాజీపేట ఎస్.ఆర్.ఓలో గల పుల్లేటికుర్రు గ్రామ పంచాయతీ మరియు పుల్లేటికుర్రు గ్రామ విస్తీరణం ఈశాన్యంలో య.0.05 సెంట్లు = 242 చ॥గ॥ ఆర్.ఎస్.నెం. 229/3బి లోని డోర్‌నెం. 8-10లో ఆర్.సి.సి. బిల్డింగ్ సరిహద్దు వివరములు. హద్దులు : తూర్పు: పంచాయతీ రోడ్, దక్షిణం : కముజు విశ్వేశ్వరరావు గారి స్థలం, పడమర : డో.నెం.8-31లో కముజు సత్తిబాబుగారి యిల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్
ఐటమ్2 : తూర్పుగోదావరి జిల్లా, అంబాజీపేట, అంబాజీపేట ఎస్.ఆర్.ఓలో గల పుల్లేటికుర్రు గ్రామ పంచాయతీ మరియు పుల్లేటికుర్రు గ్రామ విస్తీరణం ఈశాన్యంలో య.0.24 సెంట్ల విస్తీర్ణంలోని య.0.05 సెంట్లు = 242 చ॥గ॥ స్థలం ఆర్.ఎస్. నెం. 229/3బి. హద్దులు : తూర్పు : జిల్లా పరిషత్ రోడ్, దక్షిణం : గ్రామ పంచాయతీ రోడ్, పడమర : సానబోయిన సాయిప్రసాద్‌గారి స్థలం, ఉత్తరం : వాసంశెట్టి శ్రీనివాసరావు గారి స్థలం.

పైన చెప్పబడిన ఋణ గ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముక్కామల బ్రాంచ్, ముక్కామల తూర్పుగోదావరి జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమైనది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రకటన తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 13-07-2024
ప్రదేశం : ముక్కామల

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా